రి.క నేం 245/సి. యెస్.సి 1/తేది. /02/2018 జిల్లా పౌర సరఫరా అధికారి(నగర విభాగము)

కార్యాలయము, విశాఖపట్నం.

## చౌక ధరల దుకాణ డీలర్ ల నియామకము కొరకు - ప్రకటన

**(1.** జి.ఓ.ఎం.ఎస్.నెం 4 కన్స్యుమర్స్ ఫుడ్ సివిల్ సప్లైస్ (సి.ఎస్.1) తేది **19-2-2011**

**(2.** జి.ఓ.ఎం.ఎస్.నెం 10, కన్స్యుమర్స్ ఫుడ్ సివిల్ సప్లైస్ (సి.ఎస్.1) తేది **28-05-2014**

**(3.** జి.ఓ.ఎం.ఎస్.నెం 12, కన్స్యుమర్స్ ఫుడ్ సివిల్ సప్లైస్ (సి.ఎస్.1) తేది **06-03-2012** ల ప్రకారము)

&&&

మహా విశాఖ నగర పాలక సంస్థ, విశాఖపట్నం నందు గల చౌక ధరల దుకాణ డీలర్ ల ఖాళీలను నియామకమునకై ఈ దిగువ తెలియచేసిన సర్కిల్ వారీగా ఖాళీలను భర్తీ చేయుటకు ఇచ్చినటువంటి నోటిఫికేషన్.

### సర్కిల్ -1:

సర్కిల్-1 పరిధి నందు వివిధ కారణములచే ఖాళీ ఏర్పడినటువంటి ఈ దిగువ తెలిపిన చౌక ధరల దుకాణమునకు అర్హులైనటువంటి అభ్యర్ధుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

**1) 0386057 2) 0386062 3) 0386064 4) 0386077 5) 0386083 6) 0386124**

**7) 0386130 8) 0386135 9) 0386142 10) 0386148 11) 0386246 12) 0386249**

**13) 0386532 14) 0386535 15) 0386536 16) 0386539 17) 0386541.**

### సర్కిల్ 2:

సర్కిల్-2 పరిధి నందు వివిధ కారణముల చే ఖాళీ ఏర్పదినటువంటి ఈ దిగువ తెలిపిన చౌక ధరల దుకాణమునకు అర్హులైనటువంటి అభ్యర్ధుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

**1) 0387004 2) 0387010 3) 0387019 4) 0387034 5)0387043 6) 0387046**
**7) 0387170 8) 0387175 9) 0387178 10) 0387188 11) 0387189 12) 0387190**
**13) 0387201 14) 0387203 15) 0387549 16) 0387563.**

### సర్కిల్ - 3:

సర్కిల్-3 పరిధి నందు వివిధ కారణముల చే ఖాళీ ఏర్పడినటువంటి ఈ దిగువ తెలిపిన చౌక ధరల దుకాణమునకు అర్హులైనటువంటి అభ్యర్ధుల నుండి దరఖాస్తులు కోరడమైనది.

**1) 0388007 2) 0388279 3) 0388281 4) 0388289 5) 0388512 6) 0388520**
**7) 0388574 8) 0388601**

సర్కిల్ -1 లో 17, సర్కిల్ -2 లో 16 మరియు సర్కిల్-3లో 8 మొత్తం వెరసి 41 చౌక ధరల దుకాణము డీలర్ ల ఖాళీలని శాశ్వత ప్రాతిపదకన భర్తీ చేయుట కొరకు అర్హులైన ఆసక్తి గల, నిరుద్యోగ అభ్యర్ధుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి, వివిధ కారణాల వలన ఏర్పడిన డీలరు ఖాళీలు మరియు వాటి కొరకు నిభంధనల ప్రకారము నిర్దేశించిన రిజర్వేషన్ లు దిగువ చూపబదినవి.

| **వరుస సంఖ్య** | **వార్డు నెం** | **ఏరియా** | **చౌక ధర దుకాణం నెం** | **కేటాయించిన కులము** | **దరఖాస్తు చేసుకొనవలసిన ఆఖరు తేది** | **రాత పరీక్ష జరుగు తేది** | **మౌఖిక పరిక్ష జరుగు తేది** | **రాత పరిక్ష మరియు ఇంటర్వ్యూ జరుగు స్థలము** |
|---|---|---|---|---|---|---|---|---|
| **1** | **2** | **3** | **4** | **5** | **6** | **7** | **8** | **9** |
| **సర్కిల్-1:** | | | | | | | | |
| 1 | 35 | ధర్మానగర్, విశాఖపట్నం | 057 | ఓ.సి | **17-03-2018** | **24-03-2018** | **27-03-2018** | |
| 2 | 36 | గోకుల్ నగర్ విశాఖపట్నం | 062 | బి.సి."సి" మహిళ | | | | రాత పరీక్ష జరుగు స్థలము హాల్ టికెట్ నందు తెలుపబడును |
| 3 | 35 | ధర్మానగర్, విశాఖపట్నం | 064 | ఎస్.సి. | | | | |
| 4 | 67 | బుచ్చిరాజుపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం | 077 | బి.సి."ఏ" | | | | |
| 5 | 66 | గోపాలపట్నం, విశాఖపట్నం | 083 | బి.సి."బి" | | | | |
| 6 | 30 | అల్లిపురం, విశాఖపట్నం | 124 | ఓ.సి | | | | |
| 7 | 29 | మనోరమ థియేటర్ దగ్గర, అల్లిపురం, విశాఖపట్నం | 130 | ఓ.సి | | | | |
| 8 | 28 | బంగారమ్మమెట్ట, అల్లిపురం, విశాఖపట్నం | 135 | ఎస్.సి."మహిళ" | | | | <u>మౌఖిక పరీక్ష జరుగు స్థలము</u> జిల్లా పౌర సరఫరా అధికారి (నగర విభాగము) వారి కార్యాలయము |
| 9 | 26 | పండుపుల్ల వీధి, పూర్ణమార్కెట్, విశాఖపట్నం | 142 | బి.సి."ఈ" | | | | |
| 10 | 26 | పండుపుల్లల వీధి, పూర్ణ మార్కెట్, విశాఖపట్నం | 148 | ఓ.సి | | | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 11 | 20 | సాగరదుర్గ వీధి, చెంగాలరావుపేట, విశాఖపట్నం | 246 | ఓ.సి." మహిళ" | | | | |
| 12 | 20 | సాగరదుర్గ వీధి, చెంగాలరావుపేట, విశాఖపట్నం | 249 | ఓ.సి. "మాజీ మహిళా సైనికురాలు" | | | | |
| 13 | 68 | లక్ష్మినగర్ E-బ్లాక్, గోపాలపట్నం, విశాఖపట్నం | 532 | బి.సి. బి "మహిళ" | | | | |
| 14 | 69 | నాయుడు తోట, కృష్ణానగర్, గోపాలపట్నం, విశాఖపట్నం | 535 | ఓ.సి | | | | |
| 15 | 69 | ప్రహ్లోదపురం, శ్రీనివాసనగర్, గోపాలపట్నం, విశాఖపట్నం | 536 | ఎస్.టి. | | | | |
| 16 | 66 | కొత్తపాలెం, గోపాలపట్నం, విశాఖపట్నం | 539 | ఓ.సి."మహిళ" | | | | |
| 17 | 66 | చంద్రనగర్, గోపాలపట్నం, విశాఖపట్నం | 541 | బి.సి."బి" | | | | |
| **సర్కిల్-2:** | | | | | | | | |
| 18 | 12 | లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం | 004 | బి.సి."ఏ" "మహిళ" | **17-03-2018** | **24-03-2018** | **27-03-2018** | రాత పరీక్ష జరుగు స్థలము హాల్ టికెట్ నందు తెలుపబడును |
| 19 | 13 | సీతమ్మపేట, ఎస్.సి కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం | 010 | బి.సి."బి " "మహిళ" | | | | |
| 20 | 15 | కుమ్మరి వీధి, దొండపర్తి, విశాఖపట్నం | 019 | బి.సి."ఈ" | | | | |
| 21 | 35 | సంతోషనగర్, తాటిచెట్లపాలెం, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం | 034 | ఎస్.టి | | | | <u>మౌఖిక పరీక్ష జరుగు స్థలము</u> |
| 22 | 35 | రైల్వే న్యూ కాలనీ, | 043 | ఓ.సి | | | | జిల్లా పౌర సరఫరా అధికారి (నగర విభాగము) |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 23 | 35 | కస్తూరినగర్, తాటిచెట్లపాలెం, రైల్వే న్యూ కాలనీ, విశాఖపట్నం | 046 | బి.సి."ఏ" "మహిళ" | | | | వారి కార్యాలయము |
| 24 | 19 | రామ్ నగర్, ఆసిలమెట్ట విశాఖపట్నం | 170 | ఓ.సి | | | | |
| 25 | 27 | పితానిదిబ్బ, ఆసిలమెట్ట, విశాఖపట్నం | 175 | ఓ.సి."మహిళ" | | | | |
| 26 | 15 | శ్రీనగర్, ఆసిలమెట్ట విశాఖపట్నం | 178 | ఎస్.టి"మహిళ" | | | | |
| 27 | 17 | మజ్జివారి వీధి, పెదవాల్తైర్, విశాఖపట్నం | 188 | బి.సి."డి" | | | | |
| 28 | 17 | జాలరిపేట, చినవాల్తైర్, విశాఖపట్నం | 189 | బి.సి."ఈ" | | | | |
| 29 | 17 | చాకలివీది, చినవాల్తైర్, విశాఖపట్నం | 190 | బి.సి."ఏ" | | | | |
| 30 | 07 | అప్పుఘర్, ఎం.వి.పి. కాలనీ, విశాఖపట్నం | 201 | ఓ.సి | | | | |
| 31 | 16 | మంగాపురం కాలనీ, ఇసుకతోట, విశాఖపట్నం | 203 | ఓ.సి | | | | |
| 32 | 02 | అరిలోవ, విశాఖపట్నం | 549 | ఓ.సి | | | | |
| 33 | 10 | భానునగర్, నక్కవానిపాలెం, విశాఖపట్నం | 563 | ఎస్.సి | | | | |
| **సర్కిల్-3:** | | | | | | | | |
| 34 | 56 | ఫార్మాసిటీ కాలనీ,, గాజువాక, విశాఖపట్నం | 007 | ఓ.సి."మహిళ" | **17-03-2018** | **24-03-2018** | **27-03-2018** | రాత పరీక్ష జరుగు స్థలము హాల్ టికెట్ నందు తెలుపబడును |
| 35 | 45 | ఏ.కె.సి. కాలనీ, మల్కాపురం, విశాఖపట్నం | 279 | ఓ.సి | | | | |
| 36 | 45 | ఏ.కె.సి. కాలనీ, మల్కాపురం, విశాఖపట్నం | 281 | ఓ.సి."మహిళ" | | | | |

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 37 | 47 | వి.టి.కాలేజీ రోడ్, శ్రీహరిపురం, విశాఖపట్నం | 289 | ఎస్.టి | | | | మౌఖిక పరీక్ష జరుగు స్థలము జిల్లా పౌర సరఫరా అధికారి (నగర విభాగము) వారి కార్యాలయము |
| 38 | 55 | ఏడుమెట్ల, మర్రిపాలెం , గాజువాక, విశాఖపట్నం | 512 | బి.సి."బి" "మహిళా" | | | | |
| 39 | 55 | ఇస్లాంపేట గ్రామం, పెదగంట్యాడ మండలు, విశాఖపట్నం. | 520 | ఓ.సి | | | | |
| 40 | 47 | శ్రీహరిపురం, విశాఖపట్నం | 574 | బి.సి."ఏ" | | | | |
| 41 | 60 | పంతులుగారిమేడ, గాజువాక, విశాఖపట్నం | 601 | ఓ.సి "మహిళా" | | | | |

**<u>పై ప్రకటించిన ఖాళీలోని దుకాణమునకు ఏదేని కోర్ట్ లో అప్పీలు ఉన్నా లేదా కేసు నడుస్తున్నా ఆ కోర్టు యొక్క తుది ఉత్తర్వులకు లోబడి, తదనుగుణంగా ఆయా దుకాణములడీలర్ల ఎంపిక జరుగును.</u>**

## 2. డీలరు ఎంపిక విధానము:( (**Selection Process**)

చౌకధరల దుకాణమునకు డీలరు ఎంపికలో దిగువ చూపిన విధముగా పరీక్షలు నిర్వహించబడును.

| క్రమ. సంఖ్య | పరీక్ష మరియు తేది | సిలబస్ | పరీక్షా సమయము | గరిష్ట మార్కు | కనీస ఉత్తీర్ణత మార్కులు | ఎంపిక ప్రక్రియ |
|---|---|---|---|---|---|---|
| 1. | వ్రాత పరీక్ష తేది: 24-03-2018 | ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు- తీరు తెన్నులు – చౌక ధరల దుకాణముల- నిత్యావసర సరుకులు మరియు ఇతర సాధారణ విషయములు లోబడి వ్రాత పరీక్ష జరుగును. | హాల్ టికెట్ నందు తెలుపబడును | 80 | 20 | వ్రాత పరీక్ష 5 గురు కంటే ఎక్కువ మంది అభ్యర్థులు హాజరైనచో వారిలో 20 మార్కులు కంటే అధికముగా మార్కులు పొందిన వారిని 1:5 నిష్పత్తి ప్రకారము, మార్కుల ప్రాధాన్యత క్రమము బట్టి అభ్యర్థులను మౌఖిక పరీక్షకు అనుమతించబడును |
| వ్రాత పరీక్ష కొరకు మీసేవ నందు హాల్ టికెట్ రానిచో 23/03/2018 న సదరు అభ్యర్ధి జిల్లా పౌర సరఫరా అధికారి (నగర విభాగము) వారిని సంప్రదించి నకలు హాల్ టికెట్ పొందగలరు | | | | | | |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 2. | మౌఖిక పరీక్ష తేది.27-03-2018 | (అ) 20 మార్కులకు ఆర్ధిక పరిపుష్టి<br>(ఆ) వినియోగదారుల యొక్క సంబంధాలకు సంబంధించిన సమర్ధత<br>(ఇ) రేషన్ షాపు నిర్వహణ సామర్ధ్యము | 10 నిమిషములు | 20 | | ప్రతి చౌక ధర దుకానమునకు గరిష్ట మార్కులు పొందిన 5 గురు అభ్యర్ధులను మౌఖిక పరీక్షకు పిలవబడును. |

## 3. నివాస ప్రతిపత్తి:

- దరఖాస్తుదారు సదరు దుకాణ పరిధిలో వార్డు/సర్కిల్ పరిధి నందు సాధారణ నివాసియై ఉండవలెను.
- వికలాంగుల కోటా నందు ధరఖాస్తు చేయు అభ్యర్ధులు విశాఖ నగర పరిధి నందు ఏ సర్కిల్ నందు నివసించిన వారైనా అర్హులు, కాని నియామకము జరిగిన పిమ్మట వారికి ఏ స్థలము నందు చౌక ధర దుకాణము కేటాయించబడిందో అదే సర్కిల్ నందు నివాసము ఉండుటకు తగు ఏర్పాట్లు చేసుకొనవలెను.

## 4. అర్హతలు:

- చౌక ధరల దుకాణము డీలర్ ల అపాయింట్మెంట్ కొరకు ధరఖాస్తు చేయు అభ్యర్ధి తప్పనిసరిగా 10 వ తరగతి ఉత్తీర్ణుడై ఉండవలెను.
- 10 వ తరగతి మించి అర్హతలున్న అభ్యర్ధులు అప్లై చేసుకున్న, వారిని 10 వ తరగతి కి సమానమైన అర్హతలున్న అభ్యర్ధులు గానే పరిగనిస్తారు.
- పైన తెలిపిన విద్యార్హతలు కలిగిన అభ్యర్ధులు లభ్యము కాని యడల, అట్టి పరిస్థితులలో 7వ తరగతి ఉత్తెర్నులైన అభ్యర్ధులును చౌక ధరల దుకాణ డీలర్లగా ఎంపిక చేయుట కొరకు పరిగణలోనకి తీసుకొనవచ్చును.
- మాజీ మహిలా సైనికురాలు కేటగిరికి సంబధించిన అభ్యర్ధి లభ్యము కాని యడల అట్టి పరిస్థితులలో **మాజీ సైనికునికి దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు. మాజీ సైనికుడు కూడా లభ్యము కాని యడల అట్టి ఖాళీని ఓపెన్ కేటగిరి ద్వారా నియామకము జరిపి ఖాళీని భర్తీ చేయబడును.**

## 5. ప్రాధాన్యతలు:

**A.** దుకాణ పరిధిలో రెవిన్యూ గ్రామము లేదా హామ్లెట్ నందు నివాసము ఉన్నవారు మరియు దుకాణ పరిధిలో మున్సిపాలిటీ యొక్క వార్డు నందు నివాసము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**B.** స్వాతంత్ర సమరయోధుల కుటుంబీకులు.

**C.** డ్వాక్రా గ్రూపులు మరియు పొదుపు లక్ష్మి వంటి స్వయం సహాయక గ్రూప్లు.

**D.** **APPP (L&RS) Order, 1980** ప్రకారము లైసెన్స్ పొందిన హాకర్లు/యెన్.ఆర్.లు, హాకర్లు/యెన్.ఆర్. లను చౌక ధరల దుకాణ దీలర్లుగా మార్పిడి చేయు సందర్బములలో చౌకధరలదుకాన డీలరు నియామకమునకు వర్తించు అర్హతలన్నియు వీరికి ఉండవలెను.

## 6. అనర్హతలు:

**ఈ క్రిందతెలిపిన అభ్యర్ధులు అనర్హులు గా పరిగనిస్తారు.**

A. ప్రజలచే ఎన్నికైన/నామినేట్ చేయబడిన ప్రజాప్రతినిధులు.

B. చెడు ప్రవర్తన కలిగి క్రిమినల్ కేసులు ఉన్నవారు గాని, నిత్యావసర వస్తువుల చట్టము, 1955 క్రిందగాని లేక మరి ఏఇతర చట్టముల కింద శిక్షలు అనుభవించిన వారు గాని లేక అభియోగములు మోపబడి ఇంకను శిక్షలు ఖరారు కానివారు.

C. ప్రస్తుతం ఏదేని పాటశాల/కళాశాలల్లో రెగ్యులర్ విద్యార్ధులు గా చదువుతున్నవారు.

D. ప్రస్తుతం ఏదేని ప్రభుత్వ/ప్రైవేటు రంగాల్లో పనిచేయుచున్న ఉద్యోగులు.

E. ప్రభుత్వ పధకముల ద్వారా లబ్ది పొందినవారు అనగా గ్రామోద్యోగ పధకము, ఖాది మరియు గ్రామ పరిశ్రమల బోర్డు మొదలగునవి.

F. ప్రజా పంపిణీ వ్యవస్థ అమలు/నల్ల బజారు నియంత్రణ చేయు శాఖలు అనగా పౌర సరఫరాలు, రెవిన్యూ, నిఘా మరియు అమలు శాఖ, పోలీసు, తూనికలు కొలతలు, న్యాయ శాఖ, కేంద్ర ప్రభుత్వం వారి నాణ్యత నియంత్రణ విభాగము మొదలగు శాఖలలో అనగా పాటశాల విద్య, సాంఘీక సంక్షేమ శాఖ, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ, రెసిడెన్షియల్ స్కూల్స్, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలు, నేషనల్ కేడేట్ కార్ప్స్(NCC) మొదలగు శాఖలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థలోపనిచేయుచున్న ఉద్యోగుల దగ్గరి బంధువులు అనర్హులు. కాని, **అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు, అంగన్వాడి సెంటర్స్ , ANMs, ఆశా కార్మికులు, విద్య వాలంటీర్స్ గా కాంట్రాక్టు బేసిస్ కింద పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క కుటుంబ సభ్యులు మరియు బంధువులు కూడా చౌక ధరల దుకాణ డీలర్ ల అభ్యర్థిత్వానికి అర్హులు.**

## 7. ధరఖాస్తులతో పాటు జతపరచవలసినవి.

1) పదవ తరగతి ఉత్తీర్ణత ధ్రువ పత్రము
2) వయస్సు తెలియచేయు ధ్రువపత్రము
3) చివరగా చదివిన పాటశాల/కళాశాల ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్.
4) నివాస ధ్రువపత్రము కొరకు సంబంధిత తహసిల్దారు వారి నుండి ఈ మధ్యన పొందియున్న గత 3 సంవత్సరములకు నివాస ధ్రువపత్రము జతపరచాలి.(పై తెల్పిన సర్టిఫికెట్లు గెజిటెడ్ అధికారి చే అటెస్ట్ చేయించవలెను.
5) వికలాంగుల కేటగిరీ కింద దరఖాస్తు చేయువారు అంగ వైకల్యమునకు సంబంధించిన ఆర్థోపెడిక్ సివిల్ సర్జన్ వారి నుండి మెడికల్ సర్టిఫికెట్- కనీసం 40% అంగవైకల్యము కలిగి ఉండవలెను.
6. దరఖాస్తుదారుడు పరీక్షల నందు ఉత్తెర్నుడైన యెడల చౌక ధరల దుకానమును నడుపుటకై ఆర్ధికముగా పెట్టుబడి పెట్టుటకు సన్నద్ధముగా ఉండవలెను. ఇందుకొరకు ఒక అఫిడవిట్ కూడా జతచేయవలసి ఉంటుంది.
7. ఆదార్ కార్డు.
8. రేషన్ కార్డు.

## దరఖాస్తు చేయుటకు ఆఖరు తేది:

తేది: 17-03-2018 లోపుగా అభ్యర్ధులు క్రింద తెలిపిన గవర్నమెంట్ మీసేవ కేంద్రాల ద్వారా ధరఖాస్తు చేసినయడల దరఖాస్తులు స్వీకరించబడును. అభ్యర్ధులు తమ దరఖాస్తులను మీసేవ ద్వారా రుసుము రూ. 250/- చెల్లించి రసీదు పొందవలెను. ధరఖాస్తురుసుము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. పాస్ పోర్ట్ కలర్ సైజు ఫోటో అతికించి, దరఖాస్తు లోని అన్ని వివరములను తప్పనిసరిగా పూరించవలెను. పైన తెలిపిన

అవసరమైన ధ్రువ పత్రముల దరఖాస్తుకు తప్పనిసరిగా జతపరచవలెను. పూర్తీ వివరములు లేని /అసంపూర్తిగా వివరములు నింపిన ధరఖాస్తులు తిరస్కరించబడును. ప్రభుత్వం వారి నిబంధనల మేరకు అర్హత కలిగిన అభ్యర్దులును మాత్రమే వ్రాత పరీక్షకు అనుమతించబడును. ఈ విషయములో నియామకపు అధికారిదే తుది నిర్ణయము.

## 8. వ్రాత మరియు మౌఖిక పరీక్షలు:

వ్రాత పరీక్ష హాల్ టికెట్ నందు తెలుపబడిన ప్రదేశము నందు జరుపబడును. పరీక్షలకు హాజరగు అభ్యర్ధులు తేది. 24-03-2018 న (వ్రాత పరీక్ష) ఒరిజినల్ సర్టిఫికేట్ లతో నేరుగా హాజరు కావలయును మరియు మౌఖిక పరీక్ష తేది: 27-03-2018 ఉదయం 9 గం.ల నుండి జిల్లా పౌర సరఫరా అధికారి (నగర విభాగము), కలెక్టర్ వారి కార్యాలయ పరిధి నందు జరుపబడును. మౌఖిక పరీక్షకు అభ్యర్ధులు తప్పని సరిగా ఒరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావలయును. అభ్యర్ధుల ఎంపిక, పై రెండు పరీక్షల లో వారు కనబరచిన ప్రతిభ ఆధారంగా నిర్ణయించబడును. రాజకీయ పైరవీల గాని, దళారీలతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడువారు అనర్హులగుదురు.

నిబంధనల మేరకు అర్హత పొందిన దరఖాస్తుదారులు వ్రాత పరీక్ష మరియు మౌఖిక పరీక్షలకు నియామకపు అధికారి సూచించిన ప్రదేశము మరియు తేదీలలో హాజరు కావలసివున్నది.

పై నోటిఫికేషన్ నందు ప్రకటించిన చౌక ధరల దుకాణపు డీలర్ల ఎంపికను నిలిపి వేయుటకు లేదా రద్దు పరచుటకు, శాశ్వత ఎంపికకు బదులు తాత్కాలిక ఎంపిక చేయుటకు శ్రీయుత జిల్లా పౌర సరఫార అధికారి(నగర విభాగము), విశాఖపట్నం వారు పూర్తి అధికారము కలిగి ఉన్నారు.

జిల్లా పౌరసరఫరాల అధికారి(నగర విభాగము)
విశాఖపట్నం.

నకలు శ్రీయుత జిల్లా [పౌర సరఫరా అధికారి(నగర విభాగము) వారి నోటీసు బోర్డుకు.
నకలు శ్రీయుత జిల్లా కల్లెక్టరు, విశాఖపట్నం వారి కార్యాలయపు నోటీసు బోర్డు నందు.
నకలు శ్రీయుత జాయింట్ కల్లెక్టరు, విశాఖపట్నం వారి కార్యాలయపు నోటీసు బోర్డు నందుకు.
నకలు సహాయ సరఫరా అధికారి, సర్కిల్-1,2 మరియు 3 కార్యాలయపు నోటీసు బోర్డు నందు.
నకలు తహాశీల్దారు, విశాఖపట్నం(అర్బన్), (రూరల్) గాజువాక మరియు పెదగంట్యాడ కార్యాలయపు నోటీసు బోర్డు నందు
నకలు ప్రకటించిన రేషన్ షాపు వార్డు నోటీసు బోర్డు నందు.
నకలు సంబంధిత వార్డు కార్పోరేటర్ లకు.
నకలు సర్కిల్ ఆహార సలహా సంగం సభ్యులకు.
నకలు గౌ.. శాసనసభ్యులకు.
నకలు గౌ.. పార్లమెంటు సభ్యులకు.
నకలు పౌర సంబంధాల అధికారి, విశాఖపట్నం వారికి తగు సమాచారానిమిత్తము మరియు ప్రచురణ నిమిత్తము.
ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు.

**LIST OF GOVERNMENT MEESEVA FOR APPLYING FP SHOP RECRUITMENT NOTFICATION 2018**

| క్రమ. సం | మండలము | ఏజెంట్ ఐ.డి | అడ్రస్ |
|---|---|---|---|
| 1. | గాజువాక | ESEVA-CGTD | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, ఆర్.కె. హాస్పిటల్ దగ్గర, చినగంత్యాడ, విశాఖపట్నం-530026. |
| 2 | గాజువాక | ESEVA-CWTR | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, రిలయన్స్ ఫ్రెష్ దగ్గర, చిన వాల్తైర్, విశాఖపట్నం -530009 |
| 3 | గాజువాక | ESEVA-RBVP | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, రైతు బజార్ పక్కన, వడ్లపూడి, గాజువాక, విశాఖపట్నం-530046. |
| 4 | పెదగంట్యాడ | ESEVA-PGTD | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, పాత పంచాయతి ఆఫీస్ కాంపౌండ్, పెదగంట్యాడ, గాజువాక, విశాఖపట్నం-530044. |
| 5 | విశాఖపట్నం(రూరల్) | ES EVA-ARLV | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర, డ్రైవర్స్ కాలనీ, ఆరిలోవ, విశాఖపట్నం. |
| 6 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-AKPM | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, అక్కయ్యపాలెం రోడ్, ఎరుకమాంబ గుడి దగ్గర, దొండపర్తి, విశాఖపట్నం. |
| 7 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-ASMT | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, మున్సిపల్, షాపింగ్ కాంప్లెక్స్, శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ దగ్గర, అసిల్మెట్ట, విశాఖపట్నం.-530003. |
| 8 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-BJVP | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, మున్సిపల్ కార్పొరేషన్ జోన్ 3, సుర్యబాగ్, విశాఖపట్నం-530020. |
| 9 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-BRPM | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, NSTL రెండవ గేటు దగ్గర, బుచ్చిరాజుపాలెం, విశాఖపట్నం-530027. |
| 10 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-CHBR | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, M.V.P. కాలనీ, విశాఖపట్నం-530017. |
| 11 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-CVPM | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, NH 5, సుబ రిజిస్ట్రార్ ఆఫీస్ దగ్గర, చిట్టివానిపాలెం, ఆటోనగారం విశాఖపట్నం-530012. |
| 12 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-GNPV | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, మరియాదాస్ కళ్యాణ మండపం ప్రక్కన, జ్ఞానపురం, విశాఖపట్నం-530004. |
| 13 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-KCPM | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, NH 5, రైతు బజార్ దగ్గర, కంచరపాలెం, విశాఖపట్నం-530008. |
| 14 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-MPMV | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర, మల్కాపురం, విశాఖపట్నం-530011. |
| 15 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-MVDR | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, ఆర్ & బి ఆఫీస్ దగ్గర, RTO ఆఫీస్ రోడ్, మాధవధార, విశాఖపట్నం-530007. |
| 16 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-RKBH | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, బీచ్ రోడ్, ఆర్.కె.మిషన్ లైబ్రరీ దగ్గర, ఆర్.కె. బీచ్, విశాఖపట్నం-530003. |
| 17 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-RLVD | రేల్లివీది, అంబేద్కర్ కళ్యాణ మండపం ప్రక్కన, కలెక్టర్ ఆఫీస్ డౌన్, విశాఖపట్నం. |
| 18 | విశాఖపట్నం(అర్బన్) | ESEVA-SMDR | ఇ-సేవా, జి.వి.ఎం.సి. బిల్డింగ్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, అల్లూరి సీతారామరాజు విగ్రహం దగ్గర, సీతమ్మదగ్గర, విశాఖపట్నం-530013. |